

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 6 డిసెంబర్ 2025 పేజీలు 8


## సర్పంచ్ పదవులకు

# వేలంపాట అప్రజాస్వామికం

- ఏకగ్రీవ సంస్కృతికి కాలం చెల్లింది
- హిందు దేవతలను అవమాన పరుస్తున్న సిఎం
- మీడియా సమావేశంలో యంపి డి.కె. అరుణ



**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో:** గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలకు వేలం పాట ద్వారా పదవులు దక్కించుకోవడం అప్రజాస్వామికం అని మహబూబ్‌నగర్ ఎంపి డి.కె. అరుణ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ మాట్లాడుతూ గతంలో గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసేందుకు మంచి మనిషిని ఏకగ్రీవంగా ఎన్నుకొనేవారు అన్నారు. అయితే రానురాను ఏకగ్రీవం అని సంస్కృతికి అలవాటుపడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు అని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడారాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదు అని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పను లు జరిగాయి అంటే అదికేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిధులే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలకు వేలంపాట నిర్వహించేలా చేయడం చూస్తుంటే ప్రజాస్వామ్యంపై ఆయనకు నమ్మకం లేకుండా పోతుందన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి ఖబద్దార్. అధికారం ఉంటది, పోతది... పదవులు ఉంటాయి, పోతాయి... ప్రజలతో మంచి సంబంధాలు కలిగి అభివృద్ధి చేస్తేనే వ్యక్తికి రాజకీయ మనుగడ సాధ్యపడుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధిని చూసి ఓటు వేయ్యాలి అని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆస్యస్పదం అన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయి అని అందుకే జిపి ఎన్నికల్లో బిజెపి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను ఓటువేసి గెలిపించాలని

మిగతా 2లో

# గల్లిలో కాదు ఢిల్లీలో ఉద్యమిస్తేనే బిసి రిజర్వేషన్లు సాధ్యం

- బిసి ప్రధాని ఉండి రిజర్వేషన్లు అడ్డుకోవడం శోచనీయం
- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి
- కాంగ్రెస్ అగ్ర నాయకుడు వి. హనుమంతరావు

**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో :** గతంలో ఎవ్వరు చేపట్టని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి బిసిలకు తగినవిధంగా రిజర్వేషన్లు ప్రతిపాదించినది అని కాంగ్రెస్ అగ్ర నాయకుడు పిసిసి మాజీ అధ్యక్షులు వి. హనుమంతరావు అన్నారు. బిసిలకు రాజకీయ పరంగా రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే బిసి అయిన ప్రధాని నరేంద్రమోడి అడ్డుకోవడం శోచనీయం అన్నారు. శుక్రవారం డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సంజీవ్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మేల్యే జి. మధుసుధన్ రెడ్డి కొత్త అధ్యక్షుడికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా వి. హనుమంతరావు పాల్గొని ప్రసంగిస్తు బిసి రిజర్వేషన్లు సాధించాలి అంటే గల్లిలో కాదు ఢిల్లీలో ఉద్యమిస్తేనే అది సాధ్యపడుతుంది అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు ఖచ్చితంగా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ విషయంలో అన్ని పార్టీలు కూడా బిసి రిజర్వేషన్ల సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు ఏదో ఒక సమయంలో గుర్తింపు లభిస్తుందన్నారు. సుధీర్ఘంగా పార్టీకోసం సేవలందించిన సంజీవ్ ముదిరాజ్‌కు ఈ అవకాశం దక్కడం ఆయనకు





మాత్రమే అదృష్టం కాదని ఇది జిల్లా కాంగ్రెస్ మొత్తానికే అదృష్టం అన్నారు. గ్రామపంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌లను గెలిపించుకొని ఆ తరువాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో

## ఎన్నికలను విజయవంతం చేసేందుకు యంత్రాంగం

# సమన్వయంతో పనిచేయాలి

- పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరం
- రెండో విడత పోలింగ్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్



**గద్వాల సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన, బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెండో దశ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల ఐదేళ్ల అభివృద్ధికి ఎన్నుకునే సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు నిర్వహిస్తున్న ఈ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పోలింగ్‌లో ప్రతి ఒక్కఓటు ముఖ్యమేనని

మిగతా 2లో

# రైతులను పట్టించుకోని అధికారులు

- 24 గంటలైనా అన్లోడ్కుకు నోచుకోని లారీలు

**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఆరుకాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులకు అవస్థలు తప్పడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర రైతుకు కల్పించాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు ప్రతి పనికి పైసలు వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెటింగ్ మార్కు ఫైడు శాఖ అధికారుల నిర్లక్ష్యమూలంగా. వారాలు కొద్ది నిరీక్షిస్తున్న తేమశాతం పరిశీలించకుండానే రైతులను ఇబ్బందులు గురిచేస్తూ నిరీక్షణతో ఎదురు చూపులు చూసే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసిన రైతులను నిరీక్షించాల్సి పరిస్థితి ఏర్పడింది. ఖాళీ సంచులు ఇవ్వాలంటే రూపాయ వసూలు హమాలికి బస్తాకు 65 రూపాయల నుంచి 70 రూపాయలు వసూలు ఆన్ లోడు చేయడానికి లారీకి 500 డ్రైవర్ మామూలు సుమారు 2000 వరకు ఇలాగ ప్రతిదానికి రైతును ముంచుకుంటూ అధికారులు పనిచేస్తున్నారనేది వినిపిస్తుంది అలంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని కార్యదర్శి







ముఖం చూసి బొట్టు పెట్టుకున్నారు అనేది వినిపిస్తుంది. పైరవీలు రికమండేషన్లు వాళ్లకి సంచులు ఇస్తున్నాడని చిన్న సన్నగా రైతులు ఇబ్బందులు గురి చేస్తున్నట్లు రైతుల ఆవేదన చెందుతున్నారు. తూకాల్లో 51 కేజీ 300 గ్రాములు అదనతో రైతులను మోసం చేస్తున్నారు. రాత్రి వేళలో రైతులు చలికి తట్టుకోలేక అనారోగ్యాల ఫాలో అవుతూ ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ లో సుమారు 100 మంది రైతులు పండించిన మొక్కజొన్న పంటను అమ్ముకోవడానికి 15 రోజుల నుంచి నిరక్షిస్తున్నట్లు ఇంకెంతకాలం వేసి చూడాలని రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
6 డిసెంబర్2025

## మూడు క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలో నిల్వ ఉంచిన 3 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పట్టణంలో అక్రమంగా నిల్వచేసిన 3 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని సివిల్ సప్లై మరియు పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శక్తి పీఠం సురభి గోశాలకు 2 ట్రాక్టర్ల పశుగ్రాసం అందించిన రైతు



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** శక్తి పీఠం – శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం ఆధ్వర్యములో నారాయణపేట జిల్లా కేంద్రములో నిర్వహింపబడుతున్న శక్తి పీఠం సురభి గోశాలకు, నారాయణపేట నారాయణపేట మండలం సింగారం గ్రామానికి చెందిన రైతు వెంకటప్ప రెండు ట్రాక్టర్ల ప్నుగ్రాడం గడ్డిని దానంగా సమర్పించారు. శక్తి పీఠం చేస్తున్న గోసేవలో తాము భాగస్వాములైనందుకు శక్తి పీఠం తరపున, శక్తి పీఠం సురభి గోశాల తరపున వేంకటప్ప కు ప్రత్యేక శక్తి పీఠం అధిపతి శాంతానంద పురోహిత కృతజ్ఞతలు తెలిపారు. శక్తి పీఠం సురభి గోశాలకు వరిగడ్డి, సొప్ప, పచ్చిగడ్డి, తదితర వస్తురూపంలో దాతలు దానం సమర్పించుకోవచ్చు పూర్వికుల, పెద్దల దినవారాల సందర్భంగా, వారి జ్ఞాపకార్థం కూడా గోశాలకు దానము సమర్పించుకోవచ్చునీ తెలిపారు.

## జోరందుకున్న ప్రచారం



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తొలి విడత ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచారు. అభ్యర్థులు అనుచరులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అందరితో అవ్వా, అన్నా, తమ్ముడు, అక్క, చెల్లి, అత్త, మామ, బాబాయ్, పిన్ని ఇలా వరుసలతో పిలుస్తూ కలుపుగోలుగా ఉంటున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేశామని, తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.కాగా మండల పరిధిలోని పుట్టోనిపల్లి సర్పంచ్‌గా సంగీత, పల్లెగడ్డ సర్పంచ్‌గా బాలరాజు, కాకరజాల సర్పంచ్‌గా మాడభూషి రాజు, దొడ్డిపల్లి సర్పంచ్ గా సువర్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వేలంపాట అప్రజాస్వామికం

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు గుళ్ళు, గోపురాలు తిరిగి దేవుళ్ళపై ఒట్టువేసి ఓట్లు వేయించుకు న్నారు. ఇప్పుడు హిందు దేవతలను అవమానించడం తగదన్నారు. మీడియా సమావేశంలో బిజెపి నాయకులు పద్మజారెడ్డి, పడాకుల బాల్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, జయశ్రీ, కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, కోస్గి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి, గోకారం రిజర్వాయర్ ముంపు బాధితులు మాకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

### - నాలుగవ రోజుకు చేరిన ఎర్రవల్లి గ్రామస్తుల రిలే నిరాహారదీక్షలు



**చారకొండ, సూర్య న్యూస్ :** రిజర్వాయర్ కాలువల పేరుతో సర్వేలు చేసి చివరికి మా ఊరు మా భూములు ముంచేసి రిజర్వాయర్ సామర్థ్యం పెంచి మమ్ములను దిక్కులేని వాళ్లను చేస్తున్నారని ఎర్రవెల్లి – గోకారం రిజర్వాయర్ ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా పంచాయతీ ఎన్నికలు బహిష్కరించి నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి న్యాయపరమైన జీవో ఇచ్చేవరకు ఎన్నికలను బహిష్కరించి పోరాటాన్ని శాంతియుతంగా మరింత ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.గ్రామపంచాయతీ ఎన్నికలు బహిష్కరించిన సందర్భంలో నామినేషన్లు చివరి రోజు వరకు ఎర్రవెల్లి గ్రామపంచాయతీ నుంచి ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదని క్లస్టర్ ఎన్నికల అధికారి వై రామకృష్ణ తెలియజేయడంతో మా న్యాయమైన పోరాటానికి నిదర్శనం అని తెలిపారు. దీక్షలలో ప్రకాష్, నాగయ్య, రెడ్యా నాయక్, రాములమ్మ, వీరయ్య , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నా నామినేషన్ తిరస్కరణ అక్రమం

### - నన్ను పోటీలో కొనసాగించాలి
### - ఎన్నికల అధికారి పై చర్యలు తీసుకోవాలి
### - కలెక్టర్‌కు సరిత ఫిర్యాదు



**నారాయణపేట ప్రతినిధి సూర్యన్యూస్:** నామినేషన్ తిరస్కరణ అక్రమమని తనను పోటీలో కొనసాగించాలని అక్రమంగా తననామినేషన్ తిరస్కరించిన ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నారాయణపేట మండలం లింగంపల్లి సరిత జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.న్యాయవాదులు రఘువీర్ యాదవ్,నందు నామాజి తో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.లింగంపల్లి పంచాయితీ సర్పంచ్ పదవికి భాగ్య,సరిత మిము ఇద్దరం నామినేషన్ దాఖలు చేశామని పరిశీలనలో నామినేషన్లు సరిగానే ఉన్నాయని ఫాం 6ను నోటీసు బోర్డుపై ఎన్నికల అధికారి హన్మంతు నాయక్ ప్రకటించారని పేర్కొన్నారు. కానీ 4 తేదీన సాయంత్రం సమయం ముగిశాక 5.30గంటలకు నీ నామినేషన్ తిరస్కరించామని సమాచారం ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.కనీసం ఆపిల్ చేసే అవకాశం ఇవ్వకుండా రిటర్నింగ్ అధికారి హన్మంతు నాయక్ పోటీకి దూరం చేయాలనీ చూస్తున్నారని తెలిపారు. హన్మంతు నాయక్ పై చర్యలు తీసుకోవాలని తనను ఎన్నికల్లో కొనసాగే అవకాశం ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.

## ముగిసిన గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియ

**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలో మూడు రోజులపాటుగా గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జోరుగా కొనసాగింది. మండలంలో చివరి మూడవరోజు 8 గ్రామపంచాయతీలకు గాను 60 సర్పంచ్ దాఖలు నమోదు కాగా 82 వార్డు లకు 211 వార్డు సభ్యుల నామినేషను లు దాఖలు అయినట్లు ఎంపీడీవో నారాయణ తెలియజేశారు. పూర్తి వివరాలలోకి వెళ్ళగా జానంపేట నుంచి సర్పంచ్ అభ్యర్థులు:09 వార్డ్ మెంబర్:21, నాగసానిపల్లి సర్పంచ్ అభ్యర్థులు: 07 వార్డు మెంబర్:19, కంబల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థులుగా 09 దరఖాస్తులు అందగా వార్డ్ మెంబర్లు:29 నాగరాల సర్పంచ్ దాఖలు 06 వార్డు మెంబర్లుగా 20 దాఖలు అందాయని, శ్రీరంగాపురం మండలంలో సర్పంచులకు 11 నామినేషన్ దరఖాస్తులు రాగా వార్డ్ మెంబర్లు:45 దాఖలు అయినట్లు తెలియజేశారు. తాటిపాముల గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా: 07 పోటీ చేయగా వార్డు మెంబర్:34 దరఖాస్తులు రాగా వెంకటాపూర్ నుంచి సర్పంచ్ దరఖాస్తులు:05 వార్డు మెంబర్:20 దరఖాస్తులు అందగా షేర్ పల్లి గ్రామం నుండి సర్పంచ్ నామినేషన్ దరఖాస్తులుబీ6 వార్డ్ మెంబర్లుగా 23 నామినేషన్ దాఖలు అయినట్లు ఎంపీడీవో రవి నారాయణ తెలియజేశారు.

## సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకోవాలన్నారు. ఓటర్లు తమ ఓటు గల్లంతయిందని, ఇతర సమస్యలు చెప్పకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే మాస్టర్ ట్రైనర్స్ ను అడిగి పరిష్కరించుకోవాలన్నారు. ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్ లను తెప్పించి మాదిరి పోలింగ్ కూడా చేస్తారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అధికారులకు మొదటి విడత ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఓటు హక్కు ఉంటే ఫామ్ 14 ఇవ్వడం జరుగుతుందని, ఈ దరఖాస్తులను పూరించి సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేస్తే ఈనెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం తమ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణకు హాజరైన అధికారుల హాజరు పట్టికను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం ప్రారంభించిన సుచరితమ్మ




**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపిటిసి, ప్రస్తుతం సర్పంచ్‌గా నామినేషన్ వేసిన డిసుచరితమ్మ గ్రామంలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ, ప్రతిఇంటిని కలుసుకుంటూ, గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలు ఆదరించాలని కోరారు. గతంలో ప్రజలకు ఎంతో సేవ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి హరినాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లిలో కాదు ఢిల్లీలో ఉద్యమిస్తేనే బిసి రిజర్వేషన్లు సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు గెలిచి మరోసారి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు సమిష్ఠి కృషితో జిల్లా పార్టీని బలోపేతం చెయ్యాలి అన్నారు. డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎపి జితేందర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముదిరాజ్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసుధన్‌రెడ్డి, అనురూద్‌రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపాల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, రాధా అమర్, మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, మాజీ జడ్‌పి చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు యం. సురేందర్‌రెడ్డి, వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రి, యన్‌పి వెంకటేష్, జహిర్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత నామినేషన్లు ముగింపు.. పోటాపోటీగా అభ్యర్థులు..



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఈనెల 3 నుంచి మూడో విడత నామినేషన్ల ప్రారంభం మొదలైంది. మొదటి రోజు మంద గా సాగిన నామినేషన్లు. శుక్రవారం నాడు సర్పంచులు వార్డు నెంబర్లు నామినేషన్లకు క్యూ కట్టారు. ప్రతి గ్రామపంచాయతీ లోను పోటీ అభ్యర్థి ఉన్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీలోని. ఉన్నారు. సుమారు 200 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు. రాత్రి 9 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి

### - ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచు అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని కల్వకుర్తి ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఈజీఎస్ సమావేశ మందిరంలో ఎన్నికలలో పోటీచేసే సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన, నియమావళి ఎన్నికలలో ఖర్చు చేసే వివరాల గురించి సమావేశం నిర్వహించారు. నామినేషన్ వేసిన తేదీ నుండి గెలుపొందే వరకు ప్రతి ఖర్చుకు రసీదులు ఉండాలని ఎంపీడీవో వెంకట్రాములు సూచించారు. సర్పంచ్ అభ్యర్థులు ఒక లక్ష యాభై వేల వరకు ఖర్చు చేయవచ్చని, వార్డు సభ్యులు 30 వేల వరకు ఖర్చు చేయవచ్చని ఎంపీడీవో తెలిపారు. అంతకన్నా ఎక్కువ ఖర్చు చేస్తే అనర్హులు అయ్యే అవకాశం ఉంటుందని ఎంపీడీవో పేర్కొన్నారు, అధికారుల పర్యవేక్షణ ఎల్లప్పుడు ఉంటుందని అభ్యర్థులు జాగ్రత్తగా ఖర్చు చేయాలని ఎంపీడీవో వెంకట్ రాములు సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

## యువత స్వయంకృషితో అన్ని రంగాలలో ఎదగాలి : మాజీ సర్పంచ్ కృష్ణయ్య



**కోయిలకొండ సూర్యన్యూస్:** సమాజంలో ఉన్నయువత స్వయం కృషితో అన్ని రంగాలలో ఎదిగినప్పుడే గుర్తింపు ఉంటుందని మాజీ సర్పంచ్ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండలం కేంద్రమైన లో నిర్వాహకులు నరసింహులు, బాలు నూతన వైన్స్ పక్కన ఏర్పాటుచేసిన భవానిహొటల్లోను మాజీ సర్పంచ్ ప్రారంభించారు. యువత స్వయం కృషితో ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్, జగన్ గౌడ్, మోహన్, కురుమయ్య, కుమ్మరిరాజు, టీవీ కాజా, రాములు, ప్రకాష్ గౌడ్, చిన్న, రమేష్, మట రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా అక్రమ మద్యం అమ్మకాలను నిఘా పెట్టండి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సుధాకర్ మరియు అడిషనల్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహారెడ్డి మరియు మండల స్థాయి సిఐలు ఎస్సై లతో కలిసి తన ఛాంబర్ లో మీటింగ్ తీసుకోవడం జరిగింది టి మీటింగ్లో జిల్లాలోని అన్ని బెల్ట్ షాపుల ను మూసి వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని. ఏ ఫోర్ షాపులలో ఎక్కువ మొత్తంలో ఐఎంఎల్ మరియు బీర్ అమ్మకుండా పర్యవేక్షణ చేయాలని అనుమతించబడిన పరిమాణానికి మించి బల్క్ లీటర్లను విక్రయించవద్దని అన్ని దుకాణాలకు నోటీసులు జారీ చేయాలని ఎక్సైజ్ అధికారులకు ఆదేశించడం జరిగింది అలాగే ఎన్నికల సందర్భంగా సిబ్బంది అందరూ గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది ప్రతిరోజు ఎన్ని కేసులు నమోదయినవి పూర్తి వివరాలు జిల్లా ఎన్నికల అధికారి సెల్ కు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

## మద్యం పట్టివేత

**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని రాజాపూర్, రేకులపల్లి వెళ్లే రోడ్డుపై శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా గుండ్యా వాల్య నాయక్ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు 34 లీటర్ల మద్యాన్ని తీసుకువెళుతున్నట్లుగా పోలీసులు గుర్తించి రాజు నాయక్, సురేందర్ నాయక్ పై కేసు నమోదు చేసి, రెండు బైకులను సీజ్ చేసినట్లు ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలి

### - మంత్రి జూపల్లి కృష్ణ రావు తనయుడు జూపల్లి అరుణ్ కుమార్

### - బారి ర్యాలీతో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్



**చిన్నంబావి సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డ్ సభ్యుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ కుమార్ కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ బెక్కెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బలపర్చిన తూర్పింటి పుష్పావతి కురుమూర్తి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో జూపల్లి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పార్టీలకతీతంగా ఎటువంటి పక్షపాతం చూపకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశామని చెప్పారు. భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగి, ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, సాగర్ రావు,మందడి చిదబరం రెడ్డి, మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, బెక్కెం గ్రామ అధ్యక్షుడు మందడి కృష్ణ, రామస్వామి, బలకిష్టయ్య, ఉమేష్ నాయుడు, జె శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## ముగిసిన నామినేషన్ స్వీకారణ గడువు

### - భారీగా నామినేషన్ దాఖలు- రాత్రి వరకు కొనసాగిన స్వీకరణ ప్రక్రియ



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రతి పార్టీ నుండి అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడానికి బలప్రదర్శనగా రావడంతో నామినేషన్ క్లస్టర్ కేంద్రాల వద్ద అభ్యర్థులు వేచిచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నామినేషన్ స్వీకరణ గడువు శుక్రవారం ముగిసింది. కాగా సాయంత్రం 5 గంటలలోపు క్లస్టర్ కేంద్రాల వద్ద ఉన్నవారినుండి స్వీకరణ రాత్రి వరకు సాగుతుండడంతో అదికారులు మండలంలో సర్పంచ్, వార్డులకు ఎన్ని నామీనేషన్ వచ్చాయో వెల్లడించలేదు. మండలంలో 23 సర్పంచ్ స్థానాలకు తొలి రోజు 8, రెండవ రోజు 37 మొత్తంగా రెండు రోజుల్లో 45 నామినేషన్లు 206 వార్డు స్థానాలకు తొలి రోజు 16, రెండవ రోజున 130 మొత్తంగా 146 నామినేషన్లు దాఖాలు అయ్యాయి.తుది గడువు శుక్రవారం నామినేషన్ పక్రియ రాత్రి వరకు కొనసాగుతుందండతో పూర్తి వివరాలు వెల్లడి కాలేదు.

---

## ఎన్నికల నియమావాలి తప్పని సరిగా పాటించాలి

### - రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రాజ్యలక్ష్మి



**లింగాల, సూర్య న్యూస్:** ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రాష్ట్రఎన్నికల పరిశీలకులు రాజ్యలక్ష్మి సూచించారు.శు క్రవారం మండల కేంద్రమైన లింగాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్ను కేంద్రం ను శుక్రవారం తనిఖీ చేశారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించి అధికారుల నుండి సమాచారాన్ని సేకరించారు. అభ్యర్థులు ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా అన్ని ధ్రువపత్రాలను జత చేసి అధికారులకు సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని నామినేషన్ పత్రాలు సమర్పించారని అధికారులను తెలుసుకున్నారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డిఓ మాధవి, జిల్లా నోడల్ ఆధికారి సీతారాం నాయక్, తహశీల్దార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## 106 మొబైల్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేత

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లావ్యాప్తంగా మొబైల్ఫోన్లుపోగొట్టుకున్న బాధితులకు గత మూడు నెలల్లో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన 106 మొబైల్ ఫోన్లను శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు తిరిగి అందజేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల మొత్తం విలువ సుమారు 16 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లోగానీ, దగ్గరలోని పోలీస్ స్టేషన్ లోగానీ వెంటనే ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చాలా వరకు దొంగతనమైన మొబైల్ ఫోన్లు నేర కార్యకలాపాలకు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పదంగా పాత/సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనరాదు అని సూచించారు. తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలి అన్నారు. దొంగతనానికి గురైన సెల్ఫోన్లు పట్టుకునే బాధ్యత పోలీసులది అని వాటినితప్పనిసరిగా పట్టుకోవడం జరుగుతుందని, నేరస్తులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలోని ఐటి కోర్ పోలీసులు ఆధునాతన టెక్నాలజీ సాయంతో మొబైల్ ఫోన్ల ట్రేస్ చేసి మొత్తం 106 ఫోన్లు రికవర్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పిలు ఎన్. లింగయ్య, మహేష్, సిఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఐటి కోర్ ఎస్ఐ సురేష్, ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు మొబైల్ స్వీకరించిన బాధితులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పట్లవివక్ష చూప రాదు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** సుబ్బరాజుసమాజంలో మానసిక వికలాంగులు, దివ్యాంగుల పట్ల ఏమాత్రం వివక్ష చూపరాదని డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య అన్నారు, మండల కేంద్రం జ్యోతిబా బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, వికలాంగులకు చట్ట ప్రకారం అన్ని హక్కులు సమానంగా వర్తిస్తాయన్నారు, దివ్యాంగుల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అవగాహన చేశారు, మానసిక వికలాంగులపై ఎవరైనా ఎలాంటి నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష ఉంటుందని తెలిపారు, దివ్యాంగులకు సమాజంలో స్వేచ్ఛ గౌరవం సొంత నిర్ణయాలు అన్ని రంగాల్లో సమాన హక్కులు రాజ్యాంగపరంగా వర్తిస్తాయన్నారు, దివ్యాంగ పట్ల ఎవరైనా సమస్యలు సృష్టిస్తే టోల్ ఫ్రీ 14416, 15100 నంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు, కార్యక్రమంలో అడ్వకేట్ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండలపరిధిలోని పొన్నకల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ వెంకట్రాములుతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు శుక్రవారం మాజీ ఎంఎల్ఏ ఆల సమక్షంలో అన్నాసాగర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరినవారిలో వడ్డే వెంకటయ్య, వడ్డే నాగరాజు, వడ్డే బాలస్వామి, వడ్డే శ్రీకాంత్, పెద్ద అంజన్న, వడ్డే కృష్ణ, మహేష్, చిన్న, బాలకృష్ణ, నవీన్, మన్యంకొండ, వెంకటేష్, సాయిలు, కురుమూర్తి, కావాలి శివ ఉన్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



**జడ్చర్ల సూర్య న్యూస్:** నస్రుల్లాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పాలకొండ హేమలత నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో భరోసా నాయకులు కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని , గ్రామంలో అందరిని కలుపుకొని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. మహిళలు ఆర్థికంగా పొదుపు సంఘాల ద్వారా బలపడే విధంగా కృషి చేస్తాను అని హేమాలత తెలియజేశారు. మాజీ జెడ్పి వైస్‌చైర్మన్ కొడుగల్ యాదయ్య, నసురుల్లాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ సత్యవతి, మాజీ సర్పంచ్ ప్రణీల్ చందర్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మునావర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, కరాటే శ్రీను, మాసయ్య, నవీన్ సాగర్, అరుణ్ పాల్గొన్నారు.

## టెట్‌అభ్యర్థులకు ఉచితంగా సైకాలజీలో శిక్షణ

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** పాఠశాల విద్యాశాఖ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల ప్రభుత్వ సిటెట్ మహబూబ్నగర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు మరియు పూర్వ విద్యార్థులకు బీ.ఈ.డీ. కళాశాలలోని సైకాలజీ అధ్యాపకులచే ఉచితంగా టెట్ అభ్యర్థుల కొరకు మెట్టుగడ్డలోని బిఎడ్ కళశాల గాంధీహాల్‌లో శిక్షణ ఇస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ ఈ ఆదివారం ఉదయము 9-00 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుంది. ఆన్లైన్ లేదా ఆఫ్లైన్‌లో సిలబస్ పూర్తి అయ్యేవరకు కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరూ ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు ఇట్టి శిక్షణా కార్యక్రమము ఉపయోగించు కోవాలని బి.ఈ.డి. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎం గోవిందరాజు, మరియు ప్రవీణ్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి మహబూబ్నగర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## శ్రీ ఆంజనేయ దీవించగారావయ్య

- అంగరంగ వైభవంగా రాజమూర్ ఆంజనేయస్వామి రథోత్సవం వేడుకలు
- రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి









**దేవరకద్ర సూర్య న్యూస్ :** శ్రీ ఆంజ నేయ దీవించగా రావ య్య అంటూ చిన్న రాజమూర్ ఆంజనే యస్వామి జాతర బ్రహ్మోత్స వాలు కన్నుల పండుగగా ఘనంగా భక్తజన సంద్రం తో జాతర వేడుకలు కొనసాగాయి. రాజమూరు అంజన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు స్వామివారి రథోత్సవం వేడుకల భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని లాగుతూ అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు వేద పండితులు వారికి ప్రత్యేకంగా ఆహ్వానం పలికి పూర్ణకుంభంతో స్వాగతం తెలిపారు. అంతకుముందు జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతర మైదానంలో భక్తులు స్వామి వారికి జిల్లా నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా తరలివచ్చి దాసంగాలను సమర్పించుకున్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు. దైవ సంబోదుతోడు శ్రీ ఆంజనేయ స్వామి అని నమ్ముకున్నారు. పిల్లాపాపలను సల్లంగా దీవించగా రావయ్యా అంటూ స్వామివారికి తీపినైవేద్యాలు సమర్పించుకొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలోని అర్చకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణలో. చేపట్టారు. జాతర బ్రహ్మోత్సవాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని స్థానిక ఎస్సై నాగన్న వారి ఆధ్వర్యంలో వారి బృందాన్ని ఏర్పాటు చేసి జాతరలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును కూడా ఏర్పాటు చేశారూ. అని ఆలయ ఈవో చైర్మన్ ఆలయ సభ్యులు తెలిపారు.

## అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ జోనల్ సెలక్షన్‌కు హర్షిత ఎంపిక

### - కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ముఖేష్




**లింగాల, సూర్యన్యూస్:** క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అస్మిత ఖేలో ఇండియా జోనల్ సెలక్షన్ కిక్ బాక్సింగ్ పోటీలకు లింగాలకు చెందిన హర్షిత ఎన్నికైనట్లు కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, బ్లాక్ బెల్ట్ డాన్-2 మాస్టర్, కోచ్ ముఖేష్ తెలిపారు. మండల కేంద్రమైన లింగాలలోని ముఖేష్ మార్షల్స్ ఆర్ట్స్ కరాటే అకాడమీలో శిక్షకుడు ముఖేష్ చేత శిక్షణ పొందుతున్న హర్షిత నేటి నుండి 7 వ తేది వరకు సంగారెడ్డిలో జరిగే తెలంగాణ ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2025-26, అస్మిత ఖేలో ఇండియా జోనల్ సెలక్షన్ పోటీల్లో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 18న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ పోటీల్లో తెల్కపల్లి శాంతినికేతన్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న హౌదేకరి హర్షిత 37 కేజీల విభాగంలో పాల్గొని తనసత్తా చాటుతూ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుపొందిందని అన్నారు. దేశ నిర్మాణం, మహిళా సాధికారత కోసం క్రీడలను ప్రోత్సహించే ఖేలో భారత్ నీతిలో యువతులకు ప్రత్యేక వేదికైనా ఖేలో ఇండియా అస్మిత జోనల్ సెలక్షన్ కిక్ బాక్సింగ్ పోటీల్లో తమ అకాడమీ విద్యార్థిని మెరుగైన రీతిలో రాణించి అందరికి స్ఫూర్తి దయాకంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీస్తూ ఆసక్తి ఉన్న క్రీడలు, సాంస్కృతిక రంగాలలో ప్రతి ఒక్కరు చేయూత అందించాలని వెల్లడించారు. ఆత్మరక్షణ క్రీడలైన కరాటే, కిక్ బాక్సింగ్‌లు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి దోహదపడు తుందని, ఆత్మరక్షణ కోసం వీటిలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు.

## విద్యార్థినుల్లో భద్రత జాగ్రతికి భరోసా సెంటర్ చైతన్య కార్యక్రము

### - భద్రత మీ హక్కు అవగాహన మా బాధ్యత గద్వాల్ భరోసా సెంటర్



**ధరూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భరోసా సిబ్బంది మార్లబీడులోని కేజీబీవీ పాఠశాలలో మరియు కొండాపూర్ లోని మండల పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినిల భద్రత, మహిళా రక్షణ, డిజిటల్ చైతన్యం వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక, డిజిటల్ ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, భరోసా సేవల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిల్లల రక్షణకు శక్తివంతమైన కవచంగా ఉన్న ఫోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పి, లైంగిక దుర్వినియోగం, వేధింపులు, ట్రాఫికింగ్‌పై ఈ చట్టం ఎలా కఠిన శిక్షలు విధిస్తుందో వివరించారు. బాధితుల రక్షణ, గోప్యత పరిరక్షణతో పాటు వేగవంతంగా న్యాయం అందించే విధానాలు కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు “గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్” మధ్య తేడాలు ఉదాహరణలతో వివరించడంతో పాటు, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం, ఫోటోలు%-%వీడియోలు షేర్ చేయడం, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయడం వంటి వాటి వల్ల వచ్చే ప్రమాదాలను హెచ్చరించారు. ఆన్‌లైన్ హరాస్మెంట్‌ను నిర్లక్ష్యంగా కాకుండా వెంటనే పెద్దలకు తెలియజేయాలని, పిల్లలు ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడపకూడదని చైతన్యం కల్పించారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, ప్రత్యేకంగా బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంత ముఖ్యమో వివరించారు. భరోసా సెంటర్ అందించే చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, పోలీసు రక్షణ, అత్యవసర మద్దతు వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర సేవలలో డయల్%-%100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098%-%చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం సిబ్బంది శ్వేత, కవిత, మార్లబీడు కేజీబీవి పాఠశాల ఇంచార్జ ప్రిన్సిపాల్ రాధమ్మ, టీచర్లు, కొండాపూర్ హైస్కూల్ హెడ్మాస్టర్ శంకర్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్ననూరులో 20 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

### - సర్పంచ్ నామినేషన్ ఉపసంహరించుకున్న అభ్యర్థి



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో మాజీ సర్పంచి కుమారుడు వంగూరుస్వామి సర్పంచ్ నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే మెగా రెడ్డి సమక్షంలో చేరారు ఆయన వెంట దాదాపు 20 మంది టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు అంతేకాక 6వ వార్డ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పార్టీలో చేరిన వారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఏకగ్రీవమైన 6వవార్డు సభ్యుడు సోడే నర్సింహులును శాలువాతో సన్మానించారు. మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు సత్యం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధీరా మల్లు యాదవ్ నాయకులు నరేందర్ రెడ్డి రాజు వెంకటరామారెడ్డి కె రాములు కే చంద్రయ్య స్వామి సురేష్ శంకర్ గౌడ్ బాల పీరు రాజేశ్వర్ రెడ్డి నరసింహ హరీష్ మధు కురుమూర్తి తాతలున్నారు.

## ప్రీసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం



**మద్దూరు సూర్య న్యూస్ :** ఉమ్మడి మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రీ సైడింగ్ అధికారుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధి నిర్వహణలో కీలకమైన పీఓల బాధ్యతలు, ఆచరణ విధానాలపై టి.ఓ.టి టీమ్ ఆధ్వర్యంలో సమగ్రంగా వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పీఓల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం టి.ఓ.టిలు ప్రకాష్, అమ్రేష్, భాస్కర్ రెడ్డి పీఓలకు ప్రాక్టికల్ గైడ్‌లైన్స్, పోలింగ్ రోజు అనుసరించాల్సిన నిబంధనలు, ఈవీఎం వీవీప్యాట్, హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శిక్షణలో చురుకుగా పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## నామినేషన్ దాఖలు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని అలంపల్లి గ్రామ పంచాయతీలో 8 వార్డులు ఉండగా అందులో 5 వ వార్డు స్థానానికి శుక్రవారం క్లస్టర్ పరిధిలోని కున్సి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ తరపున బి.అంజప్ప నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి కృషి చేస్తా



**కృష్ణ సూర్య న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చెస్తన్నని ఎన్.తిప్పయ్య తెలిపారు. మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్, బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నూకలి తిప్పయ్య శుక్రవారం కున్సి క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్ల లో గ్రామస్థాయిలో ఎలాంటిఅభివృద్ధి చేయకుండా పూర్తిగానిర్లక్ష్యం వహించారని, కాంగ్రెసోలకు స్థానికలో ఓట్లడుగే అర్హత లేదన్ని విమర్శించారు. బీఆర్ఎస్, బిజెపితోనే గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చెస్తన్ననారు. తమను మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై వత్తిడి చేసి ఏకగ్రవాలు చేసుకుంటూరా ?

### - ఇదేనా ప్రజాస్వామ్యం
### - నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను సస్పెండ్ చేయాలి
### - బిజెపి సీనియర్ నేత నామాజీ సత్య యాదవ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పార్టీ గుర్తులు లేని పంచాయితీ ఎన్నికల్లోనూ అధికారపార్టీ నాయకులు అధికారులపై వత్తిడి చేసి ఏకగ్రీవం చేసుకుంటున్నారని ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ ప్రశ్నించారు.శుక్రవారం ఆయన నారాయణపేటలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాక్షాతూ సిఎం సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అధికారులపై వత్తిడి తెచ్చి సక్రమంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించి ఏకగ్రీవం చేసుకుంటున్నారని ఆరోపించారు. నారాయణపేట మండలం లింగంపల్లి లో సర్పంచ్ పదవికి సరిత,భాగ్య ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారనీ తెలిపారు. అయితే నామినేషన్ల పరిశీలన అనంతరం ఇద్దరి నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని నోటీసు బోర్డుపై ఫాం బి6 అతికించారని తెలిపారు.ఆతరువాత 4వ తేదీ సాయంత్రం 5గంటల 27 నిమిషాలకి ఆపిల్ చేసే అవకాశం ఇవ్వకుండా రిటర్నింగ్ అధికారి హన్మంతు నాయక్ సరిత పేరును తొలగిస్తూ ఒక్కరి నామినేషన్ ఆమోదించారని అన్నారు.అలాగే పేరపల్లలో 2వ వార్డు లో ను అధికారులు అదే పని చేశారని అన్నారు.దీంతో అధికారులపై అధికార పార్టీ నాయకుల వత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు.ఎన్నికలపై ప్రజలపై విశ్వాసం లేనప్పుడు ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారని ఏకపక్షంగా సర్పంచులు వార్డు సభ్యులను ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని అధి కాంగ్రెస్ పార్టీ కి మొదటి నుంచి అలవాటేనని విమర్శించారు.కానీ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా జరగాలని అన్నారు.అభ్యర్థుల నామినేషన్ అక్రమంగా తిరస్కరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిని పోటీలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేకపోతే హై కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.

## సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**చారకొండ** మండల కేంద్రంలో చారకొండ సర్పంచ్ అభ్యర్థి బలరాం గౌడ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న.డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది , ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు చాలా సంతృప్తితో ఉన్నారు. వారే గ్రామ అభివృద్ధికి సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి సిద్ధమై ఉన్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులపై అవగాహన కలిగిన నాయకుడు సర్పంచి అభ్యర్థి బలరాం గౌడ్ , ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికి నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ జగన్మోహన్, మాజీ ఎంపీటీసీ గారా లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ఎరుకల గణేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, గజ్జ కొండలయ్య గౌడ్, కందికంటి సీనయ్య గౌడ్, జెసిపి వెంకటయ్య, పసల వెంక రెడ్డి, కిరణ్ గౌడ్, గోరేటి శివ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోకూడదు

### - శిక్షణలో పాల్గొన్న అధికారులు ప్రతి అంశంపై పూర్తి అవగాహన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి ధరూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో సిబ్బంది అత్యంత బాధ్యతతో, నిష్పక్షపాతంగా తమ విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియను దశలవారీగా వివరిస్తూ, బ్యాలెట్ బాక్సులు, కవర్లు, సీల్‌లు, సూచనలు, ఇతర పోలింగ్ మెటీరియల్ వినియోగంపై ప్రాక్టికల్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజు ప్రజలతో మర్యాదగా వ్యవహరిం చడం, క్యూలైన్‌ను శాంతియుతంగా నిర్వహించడం, ఓటర్లకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. శిక్షణలో వచ్చే సందేహాలను మాస్టర్ ట్రైనర్లతో తక్షణమే పరిష్కరించుకోవాలని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరిగే మండలాల్లో ఓటు హక్కు ఉన్న ఎన్నికల సిబ్బంది ఫామ్%-%14 పూరించి సంబంధిత ఎంపీడీవో కార్యాలయాలకు అందజేయాలన్నారు. ఇతర జిల్లాల నుండి వచ్చి గద్వాల జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం తమ స్వీయ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని గుర్తుచేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణ మోహన్,పంచాయతీరాజ్ సిబ్బంది, ఎన్నికల శాఖ అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలు ఉండాలంటే నేల బాగుండాలి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** నేల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని, సేద్యం చేసే రైతుతో పాటుగా ప్రతి ఒక్కరూ నేల ఆరోగ్యం గురించి ఆలోచించవలసిన అవసరం ఉందని, మనం తినే ఆహారంలో పోషకాలు ఉండాలంటే నేల ఆరోగ్యం బాగుండాలని, రైతులు సేంద్రియ మరియు జీవన ఎరువులు వాడాలని, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కె కళ్యాణి తెలిపారు. ప్రపంచ నేల దినోత్సవం 2025 సందర్భంగా నవాబ్ పేట మండలం, కారకొండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ పి అర్చన మాట్లాడుతూ పంట వ్యర్థాలను పంట సాగుకు ఎలా వినియోగించాలో తెలిపారు. రైతులు సేంద్రీయ ఎరువులను వాడుతూ రసాయన ఎరువుల వాడకంతో సమానంగా పంట దిగుబడిని పొందవచ్చునని వారి అభిప్రాయాలను వెల్లడించారు. తరువాత కంది పంటలో తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి విడుదలైన కొత్త రకం టిడిఆర్జి-59 పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ రకం 170 రోజుల పంటకాలం కలిగి ఉండి గొడ్డు మోతు తెగులును తట్టుకుంటుంది. అదేవిధంగా వరిలో కెపిఎస్-10329 చిరు సంచులను రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ రకం 125 రోజుల పంటకాలం కలిగి చౌడును తట్టుకుంటుంది. అగ్గి తెగులు మరియు సుడిదోమను కొంతవరకు తట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో కారకొండ గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ సుహాసిని రెడ్డి మృతి కి సంతాపం తెలియజేసిన డి కే అరుణ మరియు డీకే స్నిగ్ధ రెడ్డి



**గద్వాల సూర్య న్యూస్:** జోగులంబా గద్వాల జిల్లాకు చెందిన డాక్టర్ సుహాసిని రెడ్డి అకాల మరణం పట్ల బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి డాక్టర్ సుహాసిని రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, సంతాపం తెలియజేశారు. సుహాసిని రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## సాయి ఈశ్వరాచారి ఆత్మ హత్యకు కారణం రేవంత్ రెడ్డే

### ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** గురువారం సాయంత్రం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వటం లేదని,రాజ్యాధికారం ఇక కష్టమేనని హైదరాబాద్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకోని సాయి ఈశ్వరాచారి ఆత్మ హత్య ప్రయత్నం చేసుకొని శుక్రవారం ఆత్మ బలిదానం కావడం దానికి ప్రధాన సూత్రధారి రేవంత్ రెడ్డి సర్కారే అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వరా చారిని చూసి వారి కుటుంబ సభ్యులను బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యా రావు తో కలిసి పరామర్శించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి ఈరోజు మోసం చేస్తూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని, ఇంకా ఎన్ని బలిదానాలు, మోసాలు, ఇబ్బందులు కావాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ తరహాలో ఈరోజు బీసీ ఉద్యమం ముందుకు వెళ్తుందని, ఆపడం ఎవరి తరం కాదని దయచేసి ఎవరు ఆత్మ హత్యలకు పూనుకోవద్దని, బీసీలకు రాజ్యాధికారం రావడం ఖాయమని శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వ్యతిరేక పార్టీవారు బలపరిచిన అభ్యర్థులను ఓడించి బీసీల బలం ఏంటో పార్టీలకు చూపించాలన్నారు.

# ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి ఆదర్శ్ సురభి





**గోపాలపేట సూర్య :** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి ఆదర్శ సురభి సిబ్బందికి ఆదేశించారు శుక్రవారం జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మొదటి విడత ఎన్నికలు జరిగే గోపాలపేట రేవల్లి మండలం సందర్శించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిసెంబర్ 8న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు అదేవిధంగా డిసెంబర్ 11న జరిగే మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పగడ్బందీ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి అన్నారు తుది జాబితాలో నిలిచిన పోటీ చేసే అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులను తెలియజేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు 8వ తేదీన పోలింగ్ సిబ్బందికి మండల కార్యాలయంలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎంపీడీవోకు అవగాహన కల్పించారు పోస్టల్ బ్యాలెట్ ను ఓటు వేసే పోలింగ్ సిబ్బంది నుండి ఫారం 17 డ్యూటీ ఆర్డర్ కాపీ చూసి పోస్టల్ బ్యాలెట్ ను ఇవ్వాలని సూచించారు పోస్టల్ బ్యాలెట్ కు వెనకాల కచ్చితంగా రిటర్నింగ్ అధికారి సంతకం ఉండాలని లేని పక్షంలో ఓటు చెల్లదని వివరించారు సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ చేశారా ఎంతమంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పరిశీలించారు సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పంపిస్తే ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేసినట్లు మార్పు చేశారా లేదా తనిఖీ చేశారు డిసెంబర్ 11 న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు బ్యాలెట్ బాక్స్ లు మెటీరియల్ పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేయవలసిన వసతులు పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు రూట్ వారిగా చేపట్టవలసిన ఏర్పాట్లపై అప్రమతం చేశారు ఎన్నికలు పూర్తి అయి ఓట్ల లెక్కింపు ఉపసర్పంచ్ ఎంపిక తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్లో అప్పగించే వరకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ ఆయేష్ అంజుమ్ తాసిల్దార్ తిలక్ రెడ్డి రేవల్ ఎంపీడీవో ఏ కీర్తన తాసిల్దార్ లక్ష్మి ఎం పి ఓ భవాని తదితరులున్నారు.

# రాజ్య విస్తరణ కోసమే యుద్ధాలు

### - ఆల్ మీవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్



**పాలమూరు సూర్య న్యూస్:** యుద్ధాలు రాజ్య విస్తరణ కోసమే జరిగాయని ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహబూబా అలీ ఖాన్ స్మారక మందిరంలో ఫౌండర్ కమిటీ అధ్యక్షులు ఎండి రహీం అధ్యక్షతన జరిగిన 135 వ మహబూబ్ నగర్ వ్యవస్థాపన దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మత ప్రాతిపదికన కాకుండా రాజ్య కాంక్ష, రాజ్య విస్తరణ కోసం యుద్ధాలు జరిగినట్టు చరిత్ర తెలియజేస్తుందన్నారు. ముస్లిం చక్రవర్తి అయిన ఔరంగజేబు హైదరాబాదు రాష్ట్ర ముస్లిం రాజు నిజాం నవాబు పై దండయాత్ర చేశాడని గుర్తు చేశారు. నిజాం రాజు మరాఠాలతో కలిసి టిప్పు సుల్తాన్‌ను దెబ్బతీశాడని వివరించారు. మహబూబ్నగర్ ఏర్పాటు అయ్యి 135 ఏళ్లు గడిచినప్పటికీ గత పాలకులు మహబూబ్ అలీ ఖాన్ స్మారక భవనం నిర్మించకపోవడం విచారకరం అన్నారు. గత పది ఏళ్ళుగా మహబూబ్ అలీఖాన్ స్మారక భవనాన్ని నిర్మించాలని కోరినప్పటికీ పాలకులు పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి భవనం నిర్మించడం హర్షదాయకమని, అధునాతన భవనంగా మార్చాలని, శాసనసభ అభివృద్ధి నియోజకవర్గ నిధుల నుంచి 20 లక్షల కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.మహబూబ్నగర్ పట్టణంలో 60 శాతం పైగా ముస్లింలు నివసిస్తున్నారని మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయంలో ముస్లింల అభివృద్ధికి ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో చరిత్రకారుడు కెప్టెన్ పాండురంగారెడ్డి, ఆల్ మీవా రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ వహీద్ షా ఖాద్రి, వక్ఫ్ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమూద్ నిజాం, మహమ్మద్ హబీబ్ లతోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముస్లిం ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



**రేవల్లి సూర్య న్యూస్ :** తొలివిడత ఎన్నికలు సంబంధించిన అవగాహనా కార్యక్రమం కోసం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి శుక్రవారం రేవల్లి మండల కేంద్రాన్ని సందర్శించించారు.ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. తొలి విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిసెంబర్ 8న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.డిసెంబర్ 11 న ఎన్నికలు జరిగే మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. తుది జాబితాలో నిలిచిన పోటీ చేసే అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులను తెలియచేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. 8వ తేదీన పోలింగ్ సిబ్బందికి మండల కార్యాలయాల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు అవగాహన కల్పించారు.పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే పోలింగ్ సిబ్బంది నుండి ఫారం 17, డ్యూటీ ఆర్డర్ కాపీ చూసి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వెనకాల ఖచ్చితంగా రిటర్నింగ్ అధికారి సంతకం ఉండాలని లేనిపక్షంలో ఓటు చెల్లదన్నారు. సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ చేశారా, ఎంతమంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పరిశీలించారు. సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పంపిస్తే ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ జారీచేసినట్లు మార్క్ చేశారా లేదా అని తనిఖీ చేశారు. డిసెంబర్ 11న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు, రూట్ వారిగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అప్రమత్తం చేశారు.ఎన్నికలు పూర్తి అయి ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్ లో అప్పగించే వరకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో ఎ. కీర్తన, తహసిల్దార్ లక్ష్మి, ఎంపీఓ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష. కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి.




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష తో పాటు జరిమానా వేయడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ఐ తెలిపిన వివరాలు.... కల్వకుర్తి పట్టణం తిలక్ నగర్ కు చెందిన దేరంగుల భీమయ్య కు ఐదు రోజుల జైలు శిక్ష, 350 రూపాయల జరిమానా, అదేవిధంగా కల్వకుర్తి మండలం గుండూరు గ్రామానికి చెందిన కానుగుల అనిల్ కుమార్ కు ఒకరోజు జైలు శిక్ష, 100 రూపాయల జరిమానా, దిరేందర్ గుప్తకు ఒకరోజు జైలు శిక్ష, ఆరు వందల రూపాయల జరిమానా ను కల్వకుర్తి సివిల్ జూనియర్ జడ్జి కావ్య జడ విధించడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## అత్యవసర సమయంలో ప్రాథమిక సాహాయం ఎంతో అవసరం. డాక్టర్ జె, వివేకానంద.




**కల్వకుర్తి సూర్యన్యూస్:** అత్యవసర సమయంలో ప్రాథమిక సాహాయం ఎంతో అవసరమని డాక్టర్ జె, వివేకనంద తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని మిల్లీనియం హై స్కూల్లో లెట్స్ సేవ్ లీవ్స్ టుగెదర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బేసిక్ లైఫ్ సపోర్ట్ పై డాక్టర్ జె, వివేకానంద విద్యార్థులకు అవగాహన కల్పించారు. సుమారు 250 మంది విద్యార్థులు ఈ సెషన్‌లో పాల్గొని ఉత్సాహంగా నేర్చుకున్నారు. ప్రతి విద్యార్థి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, అంబులెన్స్ వచ్చే వరకూ ఎలా ప్రాథమిక సహాయం అందించాలనే విషయాలను వివరంగా తెలుసుకున్నారు. కలిసికట్టుగా పనిచేసి మరెంతో మందికి ప్రాణరక్షణ అవగాహనను చేరవేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ గాంధీ నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** ఈనెల 14న జరిగే సర్పంచుల ఎన్నికలకు ప్రజలు సహకరించి ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ గాంధీ నాయక్ తెలిపారు. మండలంలో ఉన్న ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని పోలీసు కళాబృందం చే ఎన్నికల గురించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాల గురించి కళాబృందంచే క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాజి, హెడ్ కానిస్టేబుల్ రవి, బాల్ రాజ్, శ్రీహరి గౌడ్, పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనపురం మండలాన్ని అభివృద్ధి చేశాం....అవకాశం ఇవ్వండి. ఓటు అడిగే నైతిక హక్కు మనకే ఉంది



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ఘనపురం మండలం కేంద్రాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని,తన మన తారతమ్యం లేకుండా పని చేశామని.. ఓటు అడిగే నైతిక హక్కు మనకే ఉందని మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ఘణపురం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం రాళ్ళ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ కు మించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలని పిలుపునిచ్చారు.

## కీ.శే డాక్టర్ సుహాసిని రెడ్డి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల కేంద్రంలోని కృష్ణారెడ్డి బంగ్లా కు చెందిన రాజవంశీయులు డాక్టర్ సుహాసిని రెడ్డి నిన్న తెల్లవారుజామున మరణించగా వారి అంత్యక్రియలు అంత్యక్రియలు శుక్రవారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానం స్మశానవాటిక నందు నిర్వహించగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని పార్థివదేహానికి నివాళు లర్పించి ఆమె ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంటనే పిఏసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** చేపల వేటకి వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రావుల చంద్రయ్య(48)అనే వ్యక్తి ఈనెల 2వ,తేదీన గ్రామంలోని పోచమ్మ కుంటలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు.కుంటలో ఎంత వెతికిన చంద్రయ్య ఆచూకీ దొరకలేదు.కాగా చంద్రయ్య శుక్రవారం ఉదయం కుంటలో శవమై కనిపించాడు.చంద్రయ్య భార్య అరుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## బిజెపిలో చేరిన కానాయపల్లి సర్పంచ్ అభ్యర్థి సరోజ గోవర్ధన్



**మదనాపురం సూర్య:** వనపర్తి జిల్లా కానాయపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సరోజ గోవర్ధన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ము భరత్ భూషణ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరడమైనది. ఈ సందర్భంగా ఆమెకు కండువా కప్పి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ము భరత్ భూషణ్ పార్టీలోకి ఆహ్వానించడమైనది. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీలో చేరిన సరోజ గోవర్ధన్ కు బిజెపి పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, అలాగే కానాయపల్లి గ్రామ ఓటరు మహాశయులు బిజెపి అభ్యర్థికి మద్దతు తెలిపి తమ ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## ఎంఎ చదివి సర్పంచ్ పదవికి పోటీ



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మహిళ జనరల్ రిజర్వ్ అయింది ఈ సందర్భంగా సర్పంచ్ పదవికి ఎం ఎ ఎకనామిక్స్ చదువుకున్న నారాయణమ్మ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు ఈమె గద్వాల లో ఓ ప్రైవేట్ పాఠశాల లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు గ్రామానికి సేవ చేస్తూ గ్రామాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో సర్పంచ్ గా నామపత్రాలు సమర్పించానని ఆమె తెలియచేశారు.

## ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల విరాళం అందజేత



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ కాలనీలో గల శ్రీ సంతోషిమాత ఆలయం అభివృద్ధి కొరకు నాగర్ కర్నూల్ కు చెందిన ఆకుతోట సురేష్,చంద్రకళ దంపతులు వారి కుటుంబ సభ్యులు సాయి తేజ సింధుప్రియ పేరిట శుక్రవారం శ్రీ సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులు భాగ్యమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి, శివకుమార్ లకు ఐదు లక్షల చెక్కును ఆలయఅభివృద్ధి నిమిత్తం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ప్రతి శుక్రవారంఆలయంలో అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం ఉద్యాపనం, వడిబియ్యం, లలిత సహస్ర పారాయణ పఠనం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల తోపాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని, ఈ ప్రాంతంలోనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బారస బలపర్చిన సర్పంచు అభ్యర్థులను గెలిపించండి మోసపూరిత కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** బారస బలపర్చిన సర్పంచు అభ్యర్థులను గెలిపించాలని..మోసపూరిత కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్లు పిలుపునిచ్చారు. పెద్దమందడి గ్రామ బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి స్వాతి తరపున ప్రచారం నిర్వహించి మాట్లాడారు.పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసిందని,కేసీఆర్ మౌలిక వసతులు కల్పించి పరిశుభ్రతను పెంచితే కాంగ్రెస్ పార్టీ వచ్చి మురికి కూపంగా మార్చిందని విమర్శించారు.

## కాంగ్రెస్ పార్టీతోని గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన షాగాపురం యువత



సర్పంచ్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా భారీ ఎత్తున గ్రామ గ్రామాన చేరికలు ఇటిక్యాల సూర్య న్యూస్. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలో ఈరోజు శుక్రవారం అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ వారి ఆధ్వర్యంలో బిజెపి యువకుడు పరుశరాముడు అతనితో పాటు 40 మంది కార్యకర్తలు ఈరోజు శాంతినగర్ లోని పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారందరికీ అల్లంపూర్ మాజీ సభ్యులు ఎస్. ఏ . సంపత్ కుమార్ వారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలం అధ్యక్షులు రుక్మి నందా రెడ్డి ఇటికల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చాంద్. లింగన్న. అల్లా బకాష్. ఆంజనేయులు. గొల్ల రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలి

**- రాజాపూర్ జడ్.పి.ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. జడ్.పి.ఉన్నత పాఠశాలలో పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో చర్చించి కలెక్టర్ సూచనలు చేశారు. జడ్.పి.ఉన్నత పాఠశాలలోపోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది సంఖ్యకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని,వారికి భోజన సదుపాయం, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఎంపి.డిఓకు ఆమె సూచించారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి పంపిణీ సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ గురించి చర్చించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేసి వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. మండలంలో ఓ.పి.ఓల మరోసారి శిక్షణ నివ్వాలని అన్నారు. గ్రామాలలో ఎఫ్ఎస్‌టి బృందాలు మోడల్ కోడ్ అమలు పర్యవేక్షణ నిర్వహించాలని తహశీల్దార్‌కు సూచించారు.

## ఈ.వి.యం గోదాముకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఈ.వి.యం గోదాముకు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి మండల తహసిల్దార్ కార్యాలయం వెనుకభాగంలో ఉన్న ఈ.వి.యం గోదాం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈవి.యంల భద్రతను పరిశీలించారు. ఆజ్ఞాపక యంత్రాలు, సి.సి. టివి లతో ఉన్న భద్రతను పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఎలా ఉంది, విధుల నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. ఈ.వి.యం.ల భద్రతపై ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి నుంచి పెద్దిరాజు, టిడిపి నుంచి కొత్తపల్లి శంకర్, బీఎస్పీ కుమార స్వామి, కాంగ్రెస్ నుండి ఎన్ త్రినాథ్, సిపిఎం పరమేశ్వర చారి, టిఆర్ఎస్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచులో రాజోలి తహసీల్దార్ కార్యాలయం



**రాజోలి సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి తహసీల్దార్ కార్యాలయం డేంజర్ బెల్స్ మోగిస్తూ భయందోళనకు గురిచేస్తోంది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రమాదకరంగా మారడంతో అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు భయాఆందోళనకు గురవుతున్నారు. స్లాబ్ యొక్క పైపెచ్చు ఊడి కింద పడుతుందడంతో భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే వర్షాకాలం గోడలు చెమ్మ రావడంతో విద్యుత్ షాక్ తగులుతుండడంతో కార్యాలయ అధికారులు, సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహించవలసి వస్తుంది.ఇకనైనా తహసీల్దార్ కార్యాలయ భవనానికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల

**- కన్నులపండువగా రథోత్సవం**

**- తిమ్మప్ప గోవింద .. గోవిందా నామస్మరణతో మారుమ్రోగిన మల్దకల్**

**మల్దకల్ సూర్య న్యూస్:** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురు వారం రాత్రి 12గంటలకు జరిగిన రథోత్సవం ఆద్యంతం కన్నులపండువగా సాగింది. లక్షలాది మంది భక్తులమధ్యరథోత్సవం జరిగింది. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. తిమ్మప్ప స్వామి గుడ పరిసరాలాన్నీ గోవింద.. గోవిందా నినాదాలతో మారుమ్రోగిపోయాయి. మల్దకల్ప్రాంత











ప్రజలువేల్పు, ఆరాధ్యదైవం అయిన శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్స వాలు గతనెల 25 నుండి అత్యంతవైభవంగా ప్రారంభం అయ్యాయని 11 రోజుల పాటు జరిగే ఈజాతరలో అనేక పూజాది క్రతువులు, సాంస్కృతిక కార్యక్రమా లతో భక్తులనుఅలరించబోతున్నాయని తెలియజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈయేడాది జాతరను అత్యంతవైభవంగా నిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ధతో ఈ జాతర కోసంఅన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి కోసం కృషిచేస్తున్నదని తెలిపారు. తిమ్మప్పజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శనం చేసుకోవాలన్నారు. స్వామివారి కృపా కటాక్షాలు గద్వాలజిల్లా ప్రజల మీద, తెలంగాణ ప్రజల మీద ఉండాలని, రాష్ట్ర ప్రజానీకం ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ యేడాది జాతర మరింత శోభాయమానంగా కొనసాగాలని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి కోరారు.

## పెద్ద తాండలో ఎన్నికల కోడ్ పట్టించుకోని అధికారులు







**మల్దకల్ సూర్యన్యూస్:** సాధారణంగా ఎన్నికలు వచ్చాయంటే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పోరు రసవత్తరంగా ఉండే విషయం అందరికీ తెలిసిందే.... అయితే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన వినుప స్తంభాలకు ఏర్పాటుచేసిన గుర్తులకు ముసుగు ధరించారు. కానీ పెద్ద తండా లో ముసుగు ధరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఎలక్షన్ కోడ్ అమలై వారం రోజులు గడుస్తున్నా కూడా అధికారులు ఎలక్షన్ కోడ్ ను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని పెద్దతండా గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ప్రతి ఒక్క గుర్తును ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటే వివిధ పార్టీలకు చెందిన బ్యానర్లు... కానీ వాల్ పోస్టర్లు, గోడల మీద గుర్తులు గాని తొలగించడం జరుగుతుందా? ఈ నిబంధనలు ఏ ప్రభుత్వ అధికారులకు పట్టనట్టు ఉంది. దయచేసి జిల్లా అధికారులు గానీ, గ్రామపంచాయతీ అధికారులు గానీ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు తెలిపారు.తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఓపెన్ గా ఉన్న గుర్తులపై మాస్క్ ధరించాలని ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## రైతు రత్న అవార్డు గ్రహీతకు సన్మానం



**కృష్ణ సూర్యన్యూస్:** వ్యవసాయ రంగంలో విశేషంగా రాణించి గురువారం రాష్ట్రస్థాయిలో రైతురత్న అవార్డుఅందుకున్న సందర్భంగా శుక్రవారం మండలంలో కేంద్రంలోని శ్రీక్షీరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అవార్డు గ్రహీత గురుప్రసాద్‌ను డాక్టర్ శ్రీవృషభలింగేశ్వర మహాస్వామి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్, బిజెపి జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్ సన్మానించి అభినందించారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవాలని కోరారు. వ్యవసాయం రంగంలో కొత్త పద్ధతులు, మెరుగైన నాణ్యతతో పాటు ఆదర్శంగా సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడం పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాబు గౌడ్, సిద్దప్ప గౌడ, శరణయ్య స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సిములు,గుర్జాల్ హన్మంతు, తదితర నాయకులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

**వనపర్తి జిల్లా :** వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :** అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

**జోగులాంబగద్వాల జిల్లా :** ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**